నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

బుధవారం 18 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 18, 2023 | RANGAREDDY | పేజీలు : 12 PAGES


## 'బండ'బాదుడు..
# ఉండదిక..



- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేదలకు రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ
- బీఆర్ఎస్ వరాలజల్లుపై వెల్లువెత్తుతున్న హర్షాతిరేకాలు
- పలుచోట్ల సీఎంకేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న ప్రజలు
- మళ్లీ సీఎంగా కేసీఆర్‌నే ఎన్నుకుంటామంటున్న సబ్బండ వర్ణాలు

8

**మన కోసం మ్యానిఫెస్టో**

న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ : బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేసింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను అమల్లోకి తీసుకొచ్చింది. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పెట్టిన రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్ హామీతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. పేద, మధ్య తరగతి ప్రజలు సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి జై కొడుతున్నారు. పప్పు, ఉప్పుల నుంచి వంట నూనె, వంట గ్యాస్ వరకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం భారీగా ధరలు పెంచి మోయలేని భారం మోపిన విషయం తెలిసిందే. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్యాస్ సిలిండర్ ధరను ఏకంగా 15 సార్లు పెంచి అన్ని వర్గాల ప్రజలను కష్టాల్లోకి నెట్టేసింది. మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాడు కేవలం రూ.414లుగా ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ.1100లకు పెంచింది. అదానీ, అంబానీలకే ప్రాధాన్యమిస్తూ దోచిపెడుతున్నది. ఎన్నికల షెడ్యూల్ వస్తుందని తెలుసుకొని ఓట్ల కోసం వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ.100 తగ్గించి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నది. పేదల సంక్షేమం కోసం అహర్నిశలు ఆలోచించే సీఎం కేసీఆర్ వంట గ్యాస్ సిలిండర్‌ను అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.400లకు అందించాలని నిర్ణయించారు. దీంతో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏ ఊరికెళ్లినా మహిళలు, పేదలు ఘన స్వాగతం పలుకుతున్నారు.






మంచాల మండలంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, చిత్రంలో ఇబ్రహీంపట్నం ఎన్నికల ఇన్‌చార్జి తీగల కృష్ణారెడ్డి తదితరులు

# పల్లెపల్లెనా..
# ప్రచార హోరు..

- గడపగడపకూ వెళ్లి కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించిన అభ్యర్థులు
- కాంగ్రెస్, బీజేపీల మాయమాటలు నమ్మొద్దని సూచన
- బతుకమ్మలు, బోనాలతో మహిళల సందడి
- పటాకుల మోత, డప్పుచప్పుళ్లు, డోలు వాయిద్యాల మధ్య ర్యాలీలు
- గులాబీ శ్రేణుల్లో ఉప్పొంగిన ఉత్సాహం
- బీఆర్ఎస్ శ్రేణుల సమావేశాల్లో గెలుపుపై దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యేలు

గులాబీ దళం కదంతొక్కుతున్నది.. పల్లెపల్లెనా ప్రచారం జోరుగా సాగుతున్నది. మంగళవారం ఉమ్మడి జిల్లాలోని పలు గ్రామాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు వెళ్లగా అపూర్వ స్వాగతం లభించింది. పటాకుల మోత, డప్పు చప్పుళ్లు, డోలు వాయిద్యాల మధ్య బతుకమ్మలు, బోనాలతో మహిళలు స్వాగతం పలికారు. హారతులు ఇచ్చి విజయం ఖాయమంటూ ఆశీర్వదించారు. ఏ ఊరు చూసినా గులాబీవనంలా మారింది. జై తెలంగాణ.. జైజై కేసీఆర్ అన్న నినాదాలు మిన్నంటాయి. ఎమ్మెల్యే అభ్యర్థులు గడపగడపకూ వెళ్లి కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాయ మాటలు చెప్పి బురిడి కొట్టించే ప్రయత్నాలు చేస్తారని.. నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పాలన కావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పలుచోట్ల పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశాలు నిర్వహించి, బీఆర్ఎస్ గెలుపు కోసం దిశానిర్దేశం చేశారు. పల్లెలు, పట్టణాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. దశాబ్దాలపాటు కాంగ్రెస్ వల్ల బానిస బతుకుల కన్నీటి చరిత్రే మిగిలిందని, దేశాన్ని దోచుకుంటున్న బీజేపీని భూస్థాపితం చేయాల్సిన అవసరముందని పార్టీ శ్రేణులకు సూచించారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించేలా పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు.

– న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

—లోపలి పేజీల్లో..—



చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామంలో అవ్వతో ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య ఆత్మీయ సంభాషణ



చేవెళ్ల మండలంలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచార ర్యాలీ

## అన్నపూర్ణాదేవిగా..
# అమ్మవారు



షాద్‌నగర్‌రూరల్, అక్టోబర్ 17 : ఉమ్మడి రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా దేవీ నవరాత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని అతి పురాతన ఎలికట్ట భవానీమాత ఆలయంలో అన్నపూర్ణాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ఉదయం నుంచే అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.